## 16."రాష్ట్ర శాసనసభ - చట్టాల తయారీ"

* గిరిజన సమాజాలలో, వారి కార్యకలపాలలో "గ్రామ పెద్ద" నిర్ణయం తీసుకునేవారు.
* 60 ఏళ్ళ క్రితమే మనము బ్రిటీషు వారి నుండి స్వాతంత్ర్యం పొందాం
* రాష్ట్రంలో చట్టాలను రాష్ట్ర శాసనసభ ద్వారా మరియు కేంద్రంలో పార్లమెంటు ద్వారా తయారు చేస్తారు.
* ప్రతి రాష్ట్రంలో చట్టసభలు ఏర్పాటు చేసుకోవడానికి భారత రాజ్యాంగం వీలు కల్పించింది.

**రాష్ట్ర శాసనసభ**

శాసనసభ (అసెంబ్లీ)
(దిగువ సభ)

శాసనమండలి
(కౌన్సిల్)
(ఎగువ సభ)

* ప్రతిరాష్ట్రం గవర్నర్, ఒకటి లేదా రెండు సభలతో కూడిన చట్ట సభలు కల్గియుండును.
* ఉభయ సభలు అనగా (శాసనసభ మరియు శాసనమండలి)
* ఏక సభ అనగా (శాసనసభ)
* మన రాష్ట్ర శాసనసభలో 175 మంది సభ్యులు ఉన్నారు.
* యమ్.యల్.ఎ అనగా "మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ"
* యమ్.యల్.సి అనగా "మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ కౌన్సిల్".
* ప్రతి రాష్ట్ర శాసనసభ సాధారణంగా 5 సం॥ల కాల పరిమితి కల్గియుంటుంది.
* రోడ్డు శాసనసభను కొన్ని సందర్భాలలో కాల పరిమితి కన్నా (5సం॥) ముందే గవర్నరు రద్దు చేయవచ్చు.
* జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ఒక సంవత్సరం చొప్పున దీని కాల పరిమితిని పార్లమెంటు పొడగించవచ్చు.
* రాష్ట్ర శాసనసభ ప్రతి సంవత్సరం కనీసం రెండుసార్లు సమావేశం అవ్వాలి. రెండు సమావేశాల మధ్య కాలం ఆరునెలలు మించకూడదు.
* ఎన్నికలలో అనేక రాజకీయ పక్షాలు (పార్టీలు) తమ అభ్యర్థులను ఎన్నికలలో నిలబెడతాయి.
* ఏ రాజకీయ పక్షానికి చెందనివారు కూడా స్వతంత్ర్య అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీ చేయవచ్చు. వీరిని "స్వతంత్ర అభ్యర్థులు" అంటారు.
* రాష్ట్ర శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులు ఈ క్రింది అర్హతలు కల్గియుండాలి.
  ఎ)భారతీయ పౌరులై ఉండాలి.
  బి)25 సం॥ల వయస్సు నిండియుండాలి.
  సి)ఎలాంటి లాభదాయకమైన ప్రభుత్వ పదవులను (రాష్ట్ర, కేంద్ర ఉద్యోగాలు) కల్గియుండ కూడదు.
* రాజకీయ పక్షాలు, ఏఏ కార్యక్రమాలను భవిష్యత్తులో చేపడతారో, ఏఏ వాగ్దానాలను, తమ నియోజకవర్గ ప్రజలకు చేస్తారో తెలియచేసేదే "<u>ఎన్నికల ప్రణాళికా పత్రం</u>" (ఎన్నికల మేనిఫెస్టో)
* ఎ.పిలో లోక్‌సభ నియోజక వర్గాల సంఖ్య : 25
* ఎ.పి నుంచి 11 మంది వ్యక్తులను రాజ్యసభకు నామినేట్ చేయడం జరుగుతుంది.

* ఎన్నికల సంఘం "ఓటు గుర్తింపు కార్డులను జారీ చేస్తుంది.
* పోలింగ్ బూతు అధికారి "ఓటరు గుర్తింపు కార్డు" ను పరిశీలిస్తారు.
* ప్రస్తుత రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ - డాక్టర్ యన్.రమేష్‌కుమార్
* ప్రస్తుత కేంద్ర ఎన్నికల సంఘ కమీషనర్ మిస్టర్ ఓం. ప్రకాష్ రావత్.
* ఓటర్లు తాము ఓటు వేసేది చెప్పకూడదు. ఓటు చాలా రహస్యంగా వేయాలి.
* ఏ రాజకీయ పార్టీకి ఎక్కువ స్థానాలు వస్తాయో దానిని మెజారిటీ పార్టీ అంటారు.
* మెజారిటీ వచ్చిన పార్టీలోని సభ్యులలో ఒకరిని 'నాయకుడు'గా ఎన్నుకొంటారు.
* అతనిని గవర్నరు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమిస్తారు.
* తమ పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులలో నుంచి కొందరిని ముఖ్యమంత్రి మంత్రులుగా ఎంపికచేస్తారు.
* ఈ మంత్రులు, ముఖ్యమంత్రితో కలిసి క్యాబినెట్ లేదా మంత్రి మండలిగా ఏర్పడతారు.
* ఈ మంత్రిమండలి లేదా క్యాబినెట్‌ను ప్రభుత్వం అని కూడా పిలుస్తారు.
* చట్టాను, అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి మరియు శాసన సభలో కొత్త చట్టాలను చేసి అమలు చేయడానికి ఈ మంత్రి మండలి బాధ్యత వహిస్తుంది.
* ఏ పార్టీకయినా సగం కంటే ఎక్కువ మెజారిటీ రానప్పుడు రెండు లేదా అంతకన్నా ఎక్కువ రాజకీయ పక్షాలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. దాన్ని "సంకీర్ణ ప్రభుత్వం" అంటారు.
* మంత్రి మండలిలోని సభ్యులకు ముఖ్యమంత్రి వివిధ శాఖలను కేటాయిస్తారు.
* కొన్ని కీలకమైన నిర్ణయాలను మంత్రిమండలి సభ్యులంతా కలిసి నిర్ణయిస్తారు. కాబట్టి ఏదైనా తప్పు జరిగితే దానికి, ఆ మంత్రి వర్గమంతా ముఖ్యమంత్రితో కలిసి బాధ్యత వహిస్తుంది.
* శాసనసభ్యులందరూ కలిసి తమలో ఒకరిని సభకు అధ్యక్షుడుగా (స్పీకర్) ఎన్నుకుంటారు.
* తన నిర్ణయాలను అతిక్రమించి వ్యవహరించేవారిని దండించే అధికారం స్పీకరుకు కలదు.
* సభ ఆమోదం పొందకముందు చట్టాన్ని " బిల్లు" అంటారు.
* ఉభయ సభల ఆమోదం పొందిన బిల్లు, గవర్నరు ఆమోదం కూడా పొందిన తర్వాత "చట్టం"గా మారుతుంది. దాన్ని శాసనసభ చేసిన శాసనం (యాక్ట్) అంటారు. దాన్ని గెజిట్‌లో ప్రచురిస్తారు.
* బహిరంగ రాష్ట్ర ప్రదేశాలలో పొగ తాగడాన్ని నిషేధించే బిల్లులను 2002 సంIIలో ప్రవేశపెట్టారు.

  మన రాష్ట్ర శాసన సభలోని నియోజకవర్గాలు -175

  షెడ్యూల్డ్ కులాల (ఎస్.సి) వారికి కేటాయించిన నియోజక -29 వర్గాల సంఖ్య

  షెడ్యూల్డ్ తెగల వారికి (యస్.టి) వారికి కేటాయించిన నియోజక వర్గాల సంఖ్య - 07
* ప్రస్తుత రాష్ట్ర శాసనసభ స్పీకరు డాII కోడెల శివప్రసాదు రావు గారు" రెండవ సభ. అయిన శాసనమండలిని 1958లో ఏర్పాటు చేయబడి 1985 వరకు పనిచేసింది. మళ్ళీ 2007లో ఏర్పాటయ్యింది. ఆంధ్రప్రదేశ్ చట్ట సభలో రెండు సభలున్నాయి.
* శాసనమండలి (శాశ్వత సభ)

  శాసనసభ మండలి అభ్యర్థుల అర్హతలు :-

1) భారతీయ పౌరుడై ఉండాలి.

2) 30 సం॥ల వయస్సు నిండివుండాలి.

3) ఎలాంటి లాభదాయకమైన ప్రభుత్వ పదవులు కల్గివుండకూడదు.

* ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో 50 మంది ఉన్నారు. (యమ్.యల్.సి)
* 1/3వ వంతు 17 మందిని శాసన సభ్యులు (యమ్‌యల్‌ఎ)లు ఎన్నుకుంటారు.
* 1/3వ వంతు అంటే 17 మందిని పంచాయితీలు మునిసిపాలిటీల నుండి ఎన్నుకుంటారు.
* 1/12వ వంతు అంటే 3 లేదా 4 మందిని పట్టభద్రులు ఎన్నుకుంటారు.
* 1/12 వంతు అంటే 3 లేదా 4 మందిని ఉపాధ్యాయులు ఎన్నుకుంటారు.
* 1/6 వ వంతు అంటే 8 మందిని గవర్నరు నామినేట్ చేస్తారు.
* రాష్ట్ర గవర్నరును భారతదేశ రాష్ట్రపతి నియమిస్తారు.
* ప్రస్తుత రాష్ట్ర గవర్నరు " ఇ.యస్.యల్. నరసింహన్"

## బిట్లు

1. బహిరంగ ప్రదేశాలలో పొగతాగడాన్ని నిషేధించే బిల్లు ఏ సం॥ ప్రవేశపెట్టారు. ( )

ఎ. 1999 బి. 2000

సి. 2001 డి. 2002

1) ఎ మరియు బి 2) సి మరియు డి 3) డి మాత్రమే 4) సి మాత్రమే

2. నియోజక వర్గాలు సంఖ్య దేనిమీద ఆధారపడి వుంటుంది. ( )

ఎ)విస్తీర్ణం మీద

బి)పట్టణాలు మీద

సి)నగరాలు మీద

డి)జనాభా మీద

1) ఎ, బి, సి 2) బి, సి, ఎ 3) డి మాత్రమే 4) ఎ మాత్రమే

3. ఎ.పిలో యమ్.యల్.ఎ సంఖ్య ( )

ఎ) 155 బి) 175

సి) 165 డి) 185

1) ఎ మరియు బి 2) డి మాత్రమే 3) బి మాత్రమే 4) ఎ మాత్రమే

4. సభ ఆమోదం పొందకముందు చట్టాన్నీ – అంటారు. ( )

1. న్యాయం 2. శాసనం

3. బిల్లు 4. యాక్ట్

5. సాధారణంగా రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు ఎన్ని సం॥ కొకసారి జరుగుతాయి. ( )

ఎ. 5 సం॥ బి. 6 సం॥

సి. 7 సం॥ డి. 8 సం॥

1) ఎ మరియు బి 2) బి మరియు సి 3) ఎ మాత్రమే 4) డి మాత్రమే

6. ఎ.పి అసెంబ్లీలో "యస్.టి" కేటాయించిన నియోజక వర్గాల సంఖ్య ( )

ఎ. 175 బి. 29

సి. 6 డి. 7

1) సి 2) డి 3) ఎ 4) బి

7. ఎ.పి అసెంబ్లీలో "యస్.సి" కేటాయించిన నియోజక వర్గాల సంఖ్య ( )

ఎ. 39 బి. 29

సి. 19 డి. 49

1) సి 2) డి 3) బి 4) ఎ

8. ప్రస్తుతం మన రాష్ట్ర గవర్నరు ( )

1. రోశయ్య 2. ఇ.యస్.యల్. నరసింహన్

3. యన్.డి. తివారి 4. విద్యాసాగర్

9. ఆంధ్రప్రదేశ్‌లో శాసన మండలి ఏ సం॥ ఏర్పాటు చేశారు. ( )

1. 1978 2. 1968

3. 1948 4. 1958

10. శాసన మండలిలో సభ్యులు సంఖ్య ( )

ఎ) 50 బి) 51

సి) 52 డి) 53

1) ఎ మరియు బి 2) బి మరియు డి 3) ఎ మాత్రమే 4) బి మాత్రమే

11. శాశ్వత సభ అని దేనిని పిలుస్తారు. ( )

1. పార్లమెంట్ 2. శాసనసభ

3. శాసనమండలి 4. లోక్‌సభ

12. శాసన మండలి సభ్యులను ఏమనిపిలుస్తారు. ( )

1. యమ్.యల్.ఒ 2. యమ్.యల్.ఎ

3. యమ్.యల్.సి 4. యమ్.యల్.ఇ

13. శాసనమండలిలో ప్రతి 2 సం॥ కొకసారి సభ్యత్వ విరమణ చేస్తారు అది ఎంతశాతం? ( )

1. 1/2 2. 1/3

3. 1/4 4. 1/5

14. లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హతలు ( )

1. భారతీయుడై వుండాలి 2. 25 సం॥ దాటి వుండాలి

3. లాభదాయకమైన ప్రభుత్వ పదవులలో వుండరాదు.

4. పైవన్నీ

15. శాసనసభ్యుడుగా పోటీ చేయాలంటే ఎన్ని సం॥ వుండాలి. ( )

1. 25 2. 35 3. 40 4. 20

16. శాసన మండలికి పోటీ చేయాలంటే ఎన్ని సం॥ వుండాలి. ( )

1. 20 2. 25 3. 30 4. 35

17. శాసనమండలికి సంబంధము లేని దానిని గుర్తించండి. ( )

ఎ. 1/3 వంతు అంటే "17" మందిని శాసనసభ్యులు ఎన్నుకుంటారు.

బి. 1/6 వంతు అంటే "10" మందిని గవర్నరు నామినేట్ చేస్తాడు.

సి. 1/12 వంతు అంటే "3 లేదా 4" ఉపాధ్యాయులను ఎన్నుకొంటారు.

డి. 1/12 వంతు అంటే "3 లేదా 4" పట్టభద్రులు ఎన్నుకొంటారు.

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) బి మాత్రమే 4) డి మాత్రమే

18. ఎ.పి నుంచి లోక్‌సభ స్థానాల సంఖ్య ( )

1. 20 2. 25 3. 30 4. 35

19. ఎ.పి నుంచి రాజ్యసభ స్థానాల సంఖ్య ( )

1. 11 2. 12 3. 13 4. 14

20. రాష్ట్ర గవర్నరును ఎవరు నియమిస్తాడు. ( )

1. రాష్ట్రపతి 2. ప్రధానమంత్రి

3. ముఖ్యమంత్రి 4. ఉపరాష్ట్రపతి

21. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ నియోజక వర్గాల సంఖ్య (2017) ( )

1. 17 2. 22

3. 25 4. 29

22. శాసనమండలి సభ్యులలో ఎన్నోవ వంతు మందిని పట్టభద్రులను ఎన్నుకుంటారు. (2016) ( )

1. 1/3 2. 1/12 3. 1/6 4. 1/24

23. విధాన సభ సభ్యుడిగా పోటీ చేయాలంటే కనీస వయస్సు ఎంత? ( )

1. 21 2. 25 3. 30 4. 35

24. విధాన సభ సభ్యుల పదవీకాలం ఎంత? (2015) ( )

1. 4 2. 5 3. 6 4. 8

25. విధాన సభ స్పీకర్‌ను ఎవరు ఎన్నుకొంటారు. (2015) ( )

1. విధానసభ సభ్యులు 2. విధానమండలి సభ్యులు

3. రాష్ట్ర ప్రజలు 4. గవర్నరు చేత నియమించబడతాడు

26. క్రింది వాటిలో సరియైనది గుర్తించుము. ( )

ఎ) శాసనసభను దిగువ సభ అని పిలుస్తారు.

బి) శాసన మండలిని ఎగువ సభ అని పిలుస్తారు.

సి) శాసన సభ సాధారణంగా 5 సం॥ల కాలపరిమితి కలిగివుంటుంది.

డి) మన రాష్ట్ర శాసనసభలో 175 మంది సభ్యులు వున్నారు.

1) ఎ, సి, డి 2) బి, ఎ, డి 3) ఎ, బి, సి, డి 4) ఎ మరియు సి

27. క్రింది వాటిలో సరికానిది గుర్తించుము. ( )

ఎ) శాసన సభ ప్రతి సం॥ కనీసం “2” సార్లు సమావేశం అవ్వాలి.

బి) యమ్.యల్.ఎ మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ కౌన్సిల్.

సి) యమ్.యల్.సి మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ

డి) ఏ పార్టీకి చెందినవారు కూడా స్వతంత్ర్య అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీ చేయవచ్చు. వీరిని “స్వతంత్ర్య అభ్యర్థులు” అంటారు.

1) ఎ మరియు డి 2) బి మరియు సి 3) ఎ మరియు సి 4) బి మరియు డి

28. రాష్ట్ర శాసన సభకు పోటీ చేసే అభ్యర్థులు ఈ అర్హతలు కల్గియుండాలి. ( )

ఎ) భారతీయ పౌరుడై వుండాలి.

బి) 20 సం॥ వయస్సు నిండియుండాలి.

సి) ఎలాంటి లాభదాయకమైన ప్రభుత్వ పదవులను కల్గియుండకూడదు.

డి) పైవన్నీ

1) ఎ మరియు సి 2) బి మరియు సి 3) బి మాత్రమే 4) పైవన్నీ

29. క్రింది వాటిలో సరియైనది గుర్తించుము. ( )

ఎ) మనరాష్ట్ర శాసన సభలో షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించిన నియోజక వర్గాల సంఖ్య :“29”

బి) మనరాష్ట్ర శాసనసభలో షెడ్యూల్డ్ తెగలవారికి కేటాయించిన నియోజక వర్గాల సంఖ్య : “7”

సి) మనరాష్ట్ర శాసనసభలో షెడ్యూల్డ్ తెగలవారికి కేటాయించిన నియోజక వర్గాల సంఖ్య : “41”

డి) మనరాష్ట్ర శాసనసభలో షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించిన నియోజక వర్గాల సంఖ్య : “79”

1) ఎ మరియు డి 2) బి మరియు సి 3) ఎ మరియు బి 4) సి మరియు డి

30. క్రింది వాటిలో సత్యమును కనుగొనుము. ( )

ఎ) ఎన్నికల సంఘం ఓటు గుర్తింపు కార్డులను జారీ చేస్తుంది.

బి) పోలింగు బూతు అధికారి ఓటరు గుర్తింపు కార్డును పరిశీలిస్తారు.

సి) ప్రస్తుత రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ – యన్.రమేష్ కుమార్.

డి) ప్రస్తుత కేంద్ర ఎన్నికల సంఘం కమీషనర్ – ఓం.ప్రకాష్‌రావత్

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) బి మరియు సి

31. క్రింది వాటిలో అసత్యమును గుర్తించుము. ( )

ఎ) మెజారిటీ వచ్చిన పార్టీలోని సభ్యులలో ఒకరిని 'నాయకుడు'గా ఎన్నుకొంటారు.

బి) గవర్నరు రాష్ట్ర ముఖ్యమంత్రి ని నియమిస్తాడు.

సి) ముఖ్యమంత్రి, ఇతర మంత్రులతో కలిసి మంత్రి మండలిగా ఏర్పడతారు.

డి) ఉభయ సభలు ఆమోదం పొందిన తరువాత "చట్టం" బిల్లుగా మారుతుంది.

1) ఎ మరియు డి 2) బి మరియు డి 3) సి మాత్రమే 4) డి మాత్రమే

32. క్రింది వాటిలో సరియైనది గుర్తించుము. ( )

ఎ) ఎ.పిలో శాసన సభ్యుల సంఖ్య -172

బి) ఎ.పిలో శాసన మండలి సంఖ్య -54

సి) ఎ.పిలో శాసన సభ్యుల సంఖ్య -175

డి) ఎ.పిలో శాసన మండలి సంఖ్య -50

1) ఎ మరియు బి 2) సి మరియు డి 3) ఎ మరియు సి 4) బి మరియు డి

33. క్రింది వాటిలో తప్పుగా వున్న వాక్యంను గుర్తించుము. ( )

ఎ) రాష్ట్ర గవర్నరుకు భారతదేశ రాష్ట్రపతి నియమిస్తాడు.

బి) ప్రస్తుత రాష్ట్ర గవర్నరు ఇ.యస్.యల్ నరసింహన్

సి) ఉభయ సభలు అనగా శాసనసభ మరియు శాసన మండలి

డి) శాసన మండలి సభ్యుడుగా ఎంపిక అవ్వాలంటే 25 సం॥ వయస్సు నిండి వుండాలి.

1) సి మాత్రమే 2) డి మాత్రమే 3) ఎ మాత్రమే 4) బి మాత్రమే

# 17.జిల్లాలో చట్టాల అమలు

* ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 జిల్లాలు కలవు.
* ప్రతి జిల్లాకు వివిధ శాఖల పనుల సమన్వయానికి ఒక జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ ఉంటారు.
* యమ్ఆర్ఒ- మండల రెవిన్యూ అధికారి (భూమికి సంబంధించిన రికార్డులు) మండల స్థాయిలో.

  యమ్డిఒ - మండల అభివృద్ధి అధికారి.

  ఆర్డిఒ - రెవిన్యూ డివిజనల్ అధికారి.

  విఆర్ఒ - గ్రామ రెవిన్యూ అధికారి (భూమికి సంబంధించిన రికార్డులు గ్రామ స్థాయిలో)
* యమ్ఆర్ఒ మరియు విఆర్ఒ భూమికి సంబంధించిన రికార్డుల వివరాలకు బాధ్యత వహిస్తారు.
* వీరు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని నమోదుకు, రేషన్ కార్డుల జారీకి బాధ్యత వహిస్తారు.
* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2002 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల రక్షణ చట్టాన్ని చేసింది.
* ఈ చట్టం 19-04-2002 నుండి అమలులోకి వచ్చింది.
* భూగర్భ వనరుల శాఖ :- బోరు బావుల నమోదు, ఇసుక తవ్వకం, నీటి వనరుల లభ్యత ప్రాంతాల వర్గీకరణ మొదలైనవి.
* మున్సిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ :- వర్షపు నీరు పరిరక్షణ, చెట్లు నాటడం, కొత్త భవనాల నిర్మాణాలకు అనుమతి.
* గనులు, భూగర్భ శాఖ :- నీటి స్థలాలలో ఇసుక త్రవ్వకం నియంత్రణ.
* అటవీశాఖ :- చెట్లు నరకడానికి ముందస్తు అనుమతి.
* WALTA - Water, Land and Trees protection Authority.

  (ఆంధ్రప్రదేశ్ వాటర్, లాండ్ అండ్ ట్రీస్ పొటెక్షన్ అథారిటీ)

**బిట్లు**

1. ఎ.పిలో జిల్లాలు సంఖ్య ఎంత. (      )
   1. 13
   2. 23
   3. 26
   4. 9
2. క్రింది వానిలో సరికానిది గుర్తించండి. (      )

   ఎ) యమ్ఆర్ఒ : మండల స్థాయిలో భూమికి సంబంధించిన రికార్డులు నిర్వహించటం

   బి) విఆర్ఒ : గ్రామ స్థాయిలో భూమికి సంబంధించిన రికార్డులు నిర్వహించటం.

   సి) వోల్టా : చట్టం 2002 సం॥ అమలు చేయడం జరిగింది.

   డి)జిల్లా మేజిస్ట్రేట్ గా జిల్లా జడ్జి వుంటాడు.

   1) ఎ, బి, సి    2) బి, సి, డి    3) డి మాత్రమే 4) సి మాత్రమే
3. "WALTA-2002" చట్టంనుకు సంబంధము లేని అంశాన్ని గుర్తించండి. (      )

   ఎ. మంచినీటి పరిరక్షణకు చర్యలు తీసుకోవడం

బి. సామాజిక అడవుల పెంపకాన్ని విస్తృత పరచటం

సి. వర్షపు నీరు వృథా కాకుండా పరిరక్షణకు చర్యలు తీసుకోవడం.

డి. అనుమతి లేనిదే చెట్లు నరకగూడదు. అనుమతి లేకుండా చెట్లను నరికితే అందుకు “4” చెట్లను విధిగా పెంచాలి.

1) బి 2) సి 3) డి 4) ఎ

4. క్రింది వానిలో అసత్యమును గుర్తించండి. ( )

ఎ. చెట్లు నరకడానికి ముందస్తు అనుమతి – అటవీశాఖ

బి. వర్షపునీరు పరిరక్షణ, చెట్లు నాటడం, భవనాలు నిర్మాణం – మున్సిపల్ శాఖ

సి. బోరుబావుల నమోదు, ఇసుక తవ్వకం, నీటి వనరులలభ్యత– భూగర్భ వనరులశాఖ.

డి. నీటి స్థలాలలో ఇసుక తవ్వకం నియంత్రణ – నీటి పారుదల శాఖ

1) డి 2) సి 3) బి 4) ఎ

5. క్రింది వానిలో తప్పుగా వున్న వాక్యాన్ని గుర్తించండి. ( )

1. M.R.O : Mandal Revenue Officer
2. M.D.O : Mandal Develpment Officer
3. R.D.O : Revenue District Officer
4. V.R.O : Village Revenue Officer

6. మండలానికి సంబంధించి భూమి రికార్డులు ఎవరు నిర్వహిస్తారు. (2015) ( )

1. తహశీల్దార్
2. మండల పరిషత్తు అభివృద్ధి అధికారి
3. మండల వ్యవసాయ అధికారి
4. మండల విద్యా అధికారి

7. ఈ క్రింది వానిలో సరికానిది గుర్తించుము. ( )

1) జిల్లాలో వివిధ శాఖల పనులను “జిల్లా కలెక్టర్” సమన్వయ పరుస్తాడు.

2) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 జిల్లాలు ఉన్నాయి.

3) నీటి స్థలాలలో ఇసుక త్రవ్వకాలుకు మున్సిపల్ శాఖ అనుమతి తీసుకొంటారు.

4) WALTA చట్టం – 2002

## 18.కులవివక్ష - సమానత్వానికై పోరాటం

* బి.ఆర్ అంబేద్కర్ గారు 1901 సం॥లో 9సం॥ల వయస్సులో కోరేగావ్‌కు వెళ్ళే క్రమంలో కులవివక్షను ఎదుర్కొన్నారు.
* బి.ఆర్. అంబేద్కర్ గారి పూర్తి పేరు భీంరావ్ రాంజీ అంబేద్కర్. బి.ఆర్. అంబేద్కర్ మహారాష్ట్రంలో జన్మించాడు.
* ఈయన మహర్ కులానికి చెందినవారు - బొంబాయి రాష్ట్రంలో అంటరాని కులం.
* ఈయన భారత రాజ్యాంగ ముసాయిదా కమిటి అధ్యక్షులుగా మరియు భారత తొలి న్యాయశాఖామంత్రిగా పనిచేశారు.
* పాఠశాల విద్యలో తను ఎదుర్కొన్న కులవివక్షకు సంబంధించిన సంఘటనలను ఓం ప్రకాశ్ వాల్మికి తన స్వీయ చరిత్ర అయిన "జూఠన్" లో ప్రస్తావించారు.
* ఇతను నాల్గవ తరగతిలో వివక్షతకు గురయ్యారు.
* వేదకాలంలో బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే 4 వర్ణాలు ఏర్పాడ్డాయి.
* కులవివక్షను వ్యతిరేకించిన తొలితరం తాత్వికులు - బుద్ధుడు, మహావీరుడు, రామానుజాచార్యులు, బసవన్న, కబీరు, వేమన
* **జ్యోతిరావు గోవిందరావు పూలే**

  1. మహారాష్ట్రకు చెందిన వారు
  2. మహాత్మ అనే బిరుదు కలదు
  3. 1873లో సత్యశోధక సమాజాన్ని స్థాపించారు.
  4. ఈయన భార్య సావిత్రిబాయి పూలే దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు.
  5. 1848 ఆగష్టులో బాలికల కోసం ఒక పాఠశాలను ఏర్పాటు చేశారు.
* **సావిత్రిబాయి పూలే**

  1. భారతదేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలలను పూనేలో స్థాపించారు.
  2. తొలి మహిళ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేశారు.
  3. రాత్రి పాఠశాలలను స్థాపించారు.
  4. ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవచేస్తూ చనిపోయారు.
* **పెరియార్ ఇ.వి.రామస్వామి**

  1. భారతదేశంలో నిమ్నకులాల ఉద్యమ నాయకుడు
  2. మనుషులందరూ సమానులే అని అన్నారు.

3. ప్రతివారు స్వేచ్ఛ, సమానత్వంతో జీవించటం వారి జన్మహక్కు అని తెలియజెప్పినారు.

4. ఈయన తమిళనాడుకు చెందిన హేతువాది.

* **శ్రీ నారాయణ గురు**

1. కేరళ రాష్ట్రానికి చెందినవారు

2. ఒకే కులం, ఒకే మతం, మనుషులందరికి ఒకే దేవుడు అనే సిద్ధాంతాలను ప్రచారం చేశారు.

* స్వాతంత్ర్యం అనంతర మన దేశంలో గల వివక్షలను రూపుమాపి సమానత్వం సాధించడానికి ప్రభుత్వం 2 విధాలుగా ప్రయత్నిస్తుంది.

1) చట్టాలు 2) వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

| చట్టాలు | సమానత్వ సాధన కోసం 2 మార్గాలు | వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు |
|---|---|---|
| 1. అంటరానితనం నిషేధం (17వ అధికరణ) | | 1) మధ్యాహ్న భోజన పథకం ఈ పథకం మొదట తమిళనాడులో ప్రవేశపెట్టారు. |
| 2. సమానత్వపు హక్కు | | 2) ఉచిత విద్య సదుపాయాలు, పింఛన్లు, స్కాలర్ షిప్‌లు. |
| 3. రిజర్వేషన్లు అమలు | | |

* 2001లో సుప్రీంకోర్టు అన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు 6 నెలల లోపు మధ్యాహ్న భోజన పథకంను ప్రారంభించాలని ఆదేశించింది.
* మన రాష్ట్రంలో (ఎపి)లో ఈ పథకంను మహిళ స్వయం సహాయక బృందాలు అమలు చేస్తున్నాయి.
* ఈ స్వయం సహాయక బృందాలలో చాలామంది అణగారిన వర్గాలు, దళిత మహిళలు కలరు.
* ఈ పథకం వలన విద్యార్థులు నమోదు శాతం, హాజరు శాతం పెరగటం వంటి అనేక సత్ఫలితాలు కలవు.
* కుల, దురాభిమానం తగ్గింది. ఈ పథకం వలన అనేక సత్ఫలితాలు ఉన్నప్పటికి ఈ పథకం ఇంకా అసమగ్రంగా అమలౌతుంది.

**బిట్స్**

1. అంబేద్కర్ గురించి సరికాని అంశం ( )

ఎ) పూర్తి పేరు - భీం రావ్ రాంజీ అంబేద్కర్

బి) తొలి విద్యాశాఖామంత్రి

సి) రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులు

డి) కోరెగావ్‌కు వేళ్ళే క్రమంలో వివక్షతకు గురయ్యారు.

2. ఓం ప్రకాష్ వాల్మీకి సంబంధించిన అంశాలు ( )

ఎ) స్వీయ చరిత్ర "జూఠన్" బి) 6వ తరగతిలో వివక్షతకు గురయ్యారు

సి) ఎ మరియు బి డి) పైవన్నీయు

3. జ్యోతిరావు పూలేకు సంబంధించిన అంశాలలో సరికానిది ( )

ఎ) మహాత్మ అనే బిరుదు బి) సత్యశోధక సమాజం

సి) తొలి బాలికల కళాశాల డి) మహారాష్ట్ర

4. దేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలకు సంబంధించి సరైన అంశాలు ( )

ఎ) జ్యోతిరావు పూలే ఏర్పాటు చేశారు బి) సావిత్రిబాయి పూలే ఏర్పాటు చేశారు

సి) బొంబాయిలో ఏర్పాటు డి) ఎ మరియు బి

5. సావిత్రి బాయి పూలేకు సంబంధించి సరికాని అంశం ( )

ఎ) దేశంలో మొట్టమొదట మహిళ పాఠశాల

బి) తొలి మహిళ ప్రధానోపాధ్యాయురాలు

సి) రాత్రి పాఠశాలలను ఏర్పాటు చేశారు

డి) క్షయ వ్యాధిగ్రస్తులకు సేవచేస్తూ మరణించారు

6. మనుషులందరూ సమానులే అన్న నాయకుడు ( )

ఎ) జ్యోతిబా పూలే బి) ఇ.వి రామస్వామి సి) నారాయణ గురు డి) పై వారందరు

7. రామస్వామికి చెందని అంశం ( )

ఎ) తమిళనాడు బి) దక్షిన భారతదేశంలో నిన్నకులాల ఉద్యమకారుడు

సి) ప్రతివారు స్వేచ్ఛ స్వాతంత్ర్యంతో జీవించటం వారి జన్మహక్కు కాదు అన్నారు

డి) పై ఏవి కాదు.

8. నారాయణ గురు ఈ రాష్ట్రం వారు ( )

ఎ) మహారాష్ట్ర బి) కర్ణాటక సి) తమిళనాడు డి) పై ఏవీ కావు

9. సమానత్వ సాధన కోసం ప్రభుత్వం ఎన్ని విధాలుగా ప్రయత్నిస్తుంది. ( )

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

10. అంటరానితనాన్ని నిషేధించిన అధికరణ ( )

ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

11. మధ్యాహ్న భోజన పథకాన్ని మొదటిసారిగా అమలు పరచిన రాష్ట్రం ( )

ఎ) ఎ.పి బి) కర్నాటక సి) కేరళ డి) తమిళనాడు

12. అన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు 6నెలల లోపు మధ్యాహ్న భోజన పథకంను అమలు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించిన సంవత్సరం ( )

ఎ) 2000 బి) 1999 సి) 2001 డి) 2002

13. ఎపిలో యమ్.డి.యమ్‌కు సంబంధించి సరిఅయిన అంశాలు ( )

ఎ) మహిళ స్వయం సహాయక బృందాలు అమలు చేస్తున్నాయి

బి) దీనిలో అణగారిన వర్గాలు దళిత మహిళలు లేరు

సి) దీనిలో అణగారిన వర్గాలు దళిత మహిళలు కలరు

డి) ఎ మరియు సి

14. యమ్.డి.యమ్‌కు సంబంధించి సరియైన అంశాలు కానిది ( )

ఎ) హాజరు శాతం పెరిగింది బి) సమగ్రంగా, సంపూర్ణంగా అమలు జరుగుతుంది

సి) కులదురాభిమానం పెరిగింది డి) సమగ్రంగా అమలు జరుగటలేదు

15. జ్యోతిభా పూలే మరణానంతరం సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టినది ఎవరు? (2015)

1. రామాబాయి సర్వస్వతి 2. తారాబాయి షిండే ( )

3. కేశవ్ చంద్రసేన్ 4. సావిత్రిభాయి పూలే

16. " జూఠన్" అను నది ఎవరి యొక్క జీవితచరిత్ర

1. బి.ఆర్ అంబేద్కర్ 2. ఓం ప్రకాశ్ వాల్మీకి ( )

3. భాగ్య రెడ్డి వర్మ 4. జ్యోతిరావు పూలే

17. క్రింది వాటిలో సరియైన వాక్యం గుర్తించుము. ( )

ఎ) డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారి పూర్తి పేరు – భీంరావ్ రాంజీ అంబేద్కర్

బి) డా॥ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ ముసాయిదా కమిటి అధ్యక్షులుగా పనిచేశారు.

సి) డా॥ బి.ఆర్. అంబేద్కర్ భారత తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.

డి) డా॥ బి.ఆర్. అంబేద్కర్ మహారాష్ట్రలో జన్మించాడు.

1) ఎ, సి, డి 2) బి, సి, డి 3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

18. జ్యోతిరావు గోవిందరావు పూలేకు సంబంధించని అంశము. ( )

ఎ) మహారాష్ట్రకు చెందినవారు

బి) 1873 సం॥లో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారు.

సి) 1848 సం॥ ఆగష్టులో పురుషుల కోసం ఒక పాఠశాలను ఏర్పాటు చేశారు.

డి) జ్యోతిరావు గోవిందరావు పూలే భార్య – సావిత్రిబాయి పూలే.

1) ఎ మరియు సి 2) బి మరియు డి 3) సి మాత్రమే డి) డి మాత్రమే

19. సావిత్రిబాయి పూలేకు సంబంధించని అంశము ఏది. ( )

ఎ) తొలి మహిళ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేశారు.

బి) రాత్రి పాఠశాలలను స్థాపించారు.

సి) ప్లేగు వ్యాధి గ్రస్తులకు సేవచేస్తూ చనిపోయారు.

డి) భారతదేశంలో పురుషుల కోసం మొదటి పాఠసాలను పూనేలో స్థాపించారు.

1) సి మాత్రమే 2) డి మాత్రమే 3) బి మాత్రమే 4) ఎ మాత్రమే

20. పెరియార్ ఇ.వి. రామస్వామి కు సంబంధించని అంశము ఏది. ( )

ఎ) ఇతను భారతదేశంలో నిమ్నకులాల ఉద్యమ నాయకుడు

బి) మనషులందరూ సమానులే అని అన్నారు.

సి) ప్రతివారు స్వేచ్ఛ, సమానత్వంతో జీవించటం వారి జన్మ హక్కు అని తెలియచేశాడు.

డి) ఇతను కేరళకు చెందిన హేతువాది.

1) సి మాత్రమే 2) డి మాత్రమే 3) ఎ మాత్రమే 4) బి మాత్రమే

21. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము. ( )

ఎ) శ్రీ నారాయణ గురు కేరళ రాష్ట్రానికి చెందినవారు.

బి) ఒకే కులం, ఒకే మతం, మనుషులందరికి ఒకే దేవుడు అనే సిద్ధాంతాలను ప్రచారం చేశాడు - నారాయణ గురు.

సి) అంటరాని తనం గురించి "17" అర్టికల్ తెలియచేస్తుంది.

డి) ఓం ప్రకాశ్ వాల్మీకి తన అనుభవాలను, సంఘటనలను తన స్వీయ చరిత్ర అయిన "జూఠన్" లో ప్రస్తావించారు.

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి 3) ఎ, బి, సి 4) సి మరియు డి

22. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము. ( )

ఎ) సుప్రీం కోర్టు 2001 సం॥లో అన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు 6 నెలలలోపు యమ్.డి.యమ్‌ను ప్రారంభించాలని ఆదేశించింది.

బి) ఈ పథకం వలన విద్యార్థుల నమోదు శాతం పెరిగింది.

సి) ఈ పథకం వలన విద్యార్థుల హాజరు శాతం పెరిగింది.

డి) ఈ పథకం వలన విద్యార్థులు మధ్య కుల, దురాభిమానం తగ్గింది.

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) సి మరియు డి

23. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము. ( )

ఎ) యమ్.డి.యమ్ మొదటిసారిగా అమలు చేసిన రాష్ట్రము - తమిళనాడు

బి) ఓం ప్రకాశ్ వాల్మీకి 4 తరగతిలో వివక్షతకు గురి అయ్యాడు.

సి) కుల వివక్షను వ్యతిరేకించిన తాత్వికులు - బుద్ధుడు, మహావీరుడు, కబీరు.

డి) డా॥ బి.ఆర్ అంబేద్కర్ గారు 9 సం॥ వయస్సులో కోరేగావ్‌కు వెళ్ళే క్రమంలో కుల వివక్షను ఎదుర్కొన్నారు.

1) ఎ, బి, సి, డి 2) బి, సి,డి 3) ఎ, సి, డి 4) ఎ, బి, సి

## <u>19. జీవనాధారణ - పట్టణ కార్మికుల పోరాటాలు</u>

* ప్రభుత్వ గుర్తింపు పొందిన పరిశ్రమలు చట్టాలను అమలు చేసి కార్మికులకు మెరుగైన జీతాలు ఇవ్వాలి. ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత కార్మికశాఖపై ఉంది.
* చట్టాలను సరిగా అమలు చేయకపోతే కార్మికులు కోర్టుల్లో కేసులు వేస్తారు.
* పరిశ్రమలు "శాశ్వత" ఉద్యోగుల సంక్షేమాన్ని మాత్రమే పరిరక్షిస్తున్నాయి.
* 'దినసరి' కాంట్రాక్టు కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవటం లేదు.
* శాశ్వత ఉద్యోగులు తమ వేతనాలు ద్వారా నిర్ణయించబడి ఒప్పందం ప్రకారం ఇవ్వబడతారు. దీనిలో పాటుగా వైద్య సదుపాయాలు కూడా పొందుతారు.
* ఎంప్లాయి స్టేట్ ఇన్సూరెన్స్ (ఇ.యస్.ఐ) మరియు ప్రావిడెంట్‌ఫండ్ వంటి సౌకర్యాలు కలవు.
* కార్మికసంఘాలు ఇతర సౌకర్యాలు సమకూర్చటానికి ప్రయత్నిస్తాయి.
* పెద్ద ఆస్పత్రుల్లో వైద్యపరీక్షలు, చికిత్సా సెలవులు, పనిచేసే చోట సురక్షిత చర్యలు చేపట్టడం, రక్షిత మంచినీటి సదుపాయం వంటి సౌకర్యాలు కల్పిస్తుంది.
* **<u>కార్మిక సంఘం</u>** :- కార్మికుల సంక్షేమాన్ని కాపాడటానికి వారితో ఏర్పడిన ఒక వ్యవస్థనే కార్మిక సంఘం అంటారు.
* యాజమాన్యం కార్మికులను వేధించూ, ఎవరైనా కార్మికులు అవసరాల్లో ఉన్నా వాటిని నెరవేర్చటం ఈ సంఘాల పని. చర్చలు జరపటం, న్యాయస్థానాల్లో కేసులు వేయడం, పనిని నిలిపివేయడం వంటి పనులు సంఘాలు చేస్తాయి.

<u>ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కులు :-</u>

1. **<u>ఉత్పాదక, సురక్షిత ఉపాధి హక్కు :-</u>** ఈ హక్కు వల్ల కార్మికులు వారినైపుణ్యం, సామర్థ్యాన్ని అనుసరించి ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం లేని పరిస్థితులలో పనిచేస్తారు.
2. **<u>విశ్రాంతి తీసుకొనే హక్కు :-</u>** దీనివల్ల కార్మికులు పని ఎక్కువై అలసిపోతే, విశ్రాంతి తీసుకోవడానికి సాంస్కృతిక, ఆసక్తిగల సాంఘీక కార్యక్రమాల్లో పాల్గొనడానికి సమయం ఉండటం.
3. **<u>ఉద్యోగ భద్రత హక్కు :-</u>** కార్మికులు తమకు ఉపాధి ఉందని దానితోనే తమ జీవితం గడుస్తుందని, కావాలని తమను ఉద్యోగం నుండి ఎవరూ తొలగించరని, అలా తొలగిస్తే అతనికి/ ఆమెకి నష్టపరిహారం చెల్లిస్తుంది.
4. **<u>ఆదాయ భద్రత :-</u>** కార్మికులు తమ కుటుంబాల అవసరాలు తీర్చుకోవడానికి వృద్ధాప్యంలో హుందాగా జీవించడానికి గాను పొదుపు చేసుకోవడానికి సరిపడినంత నెలసరి వేతనం పొందుతారు.
5. **<u>పని భద్రత:-</u>** ఆరోగ్యం సరిగా లేనప్పుడు, ప్రమాదానికి గురైనప్పుడు తగిన వైద్య సహాయం పొందడంలో పాటు అనారోగ్య కాలానికి కూడా వేతనం చెల్లిస్తారు.
6. నైపుణ్యం మెరుగు పరచుకోవడం :- కార్మికులు పనిచేస్తూ తాము చేసే పనిలో నైపుణ్యం సాధిస్తారు. సామర్థ్యము పెంచుకొంటారు.
7. **<u>సామాజిక వ్యక్తీకరణ:-</u>** కార్మికులు సంఘాలను ఏర్పరచుకొని వారి సమస్యలను అవసరాలను వ్యక్తిగతంగా తెలియజేయడం కంటే సామూహికంగా చెప్పడంవల్ల యాజమాన్యంతో భయం లేకుండా చర్చిస్తారు.

* SEWA – స్వయం ఉపాధి మహిళా సంఘం
* TLA – టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ – ఇది భారతదేశంలో ప్రాచీన, పెద్దసంఘం.
* SEWA - 1971 ఏర్పాటు అయినది. తర్వాత 1972లో అది పూర్తిస్థాయి కార్మిక సంఘంగా రూపొందింది.
* 13 లక్షల సభ్యులు, వర్కర్లు 9 రాష్ట్రాల్లో SEWA- లో సభ్యులుగా ఉన్నారు.

## బిట్లు

1. E.S.I ను విస్తరించుము. ( )

   1. Employees state Insurance
   2. Employees self Insurance
   3. Employees save Insurance
   4. Employees Security Insurance

2. స్వయం ఉపాధి మహిళా సంఘం (SEWA)- ఏ సం॥ ఏర్పడింది. ( )

   1. 1970 2. 1971
   3. 1975 4. 1979

3. స్వయం ఉపాధి మహిళా సంఘం ఇప్పటికి ఎన్ని రాష్ట్రాలలో విస్తరించింది. ( )

   1. 6 2. 7
   3. 8 4. 9

4. (SEWA)- స్వయం ఉపాధి మహిళా సంఘంలో ఎన్ని లక్షలు మంది సభ్యులు వున్నారు. ( )

   1. 13 2. 14
   3. 15 4. 16

5. (SEWA) – స్వయం ఉపాధి మహిళా సంఘం : దీనికి సంబంధించి సరియైన వాక్యం : ( )

   ఎ)5 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవచ్చు.
   బి)పని సంస్కృతిని మెరుగుపరుచుకోవచ్చు.
   సి)ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి.
   డి)మహిళ ఉద్యోగులు వారి బాధలు పరిష్కరించుకోవచ్చు.

   1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ మరియు బి 4) ఎ, బి, సి, డి

6. క్రింది వానిలో సరికానిది గుర్తించండి. ( )

   ఎ) ఇ.యస్.ఐ అనగా ఎంప్లాయి స్టేట్ ఇన్సూరెన్స్
   బి) పి.ఎఫ్ అనగా ప్రావిడెంట్ ఫండ్
   సి) ఇ.యస్.ఐ అనగా ఎంప్లాయి సెల్ఫ్ ఇన్సూరెన్స్
   డి) పి.ఎఫ్ అనగా ప్రావిడెంట్ ఫ్యూచర్

   1) ఎ మరియు డి 2) సి మరియు డి 3) బి మరియు డి 4) ఎ మరియు బి

7. కార్మికుల హక్కులుకు సంబంధము లేనిది గుర్తించండి. ( )

   ఎ) విశ్రాంతి తీసుకొనే హక్కు

బి) ఉద్యోగ భద్రత హక్కు

సి) ఆదాయ భద్రత హక్కు

డి) డబ్బులు సంపాదించుకునే హక్కు

1) సి మాత్రమే 2) డి మాత్రమే 3) ఎ మాత్రమే 4) బి మాత్రమే

8. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము. (పరిశ్రమలు) ( )

ఎ) పరిశ్రమలు శాశ్వత ఉద్యోగుల సంక్షేమాన్ని మాత్రమే పరిరక్షిస్తున్నాయి.

బి) దినసరి కాంట్రాక్టు కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవటం లేదు.

సి) ఇ.యస్.ఐ మరియు పి.ఎఫ్ సౌకర్యాలు శాశ్వత ఉద్యోగులకు మాత్రమే.

డి) రక్షిత మంచినీటి సదుపాయం ఉద్యోగులు అందరికి కల్పిస్తుంది.

1) బి, సి, డి 2) ఎ, బి, సి, డి 3) ఎ, సి, డి 4) ఎ మరియు బి

9. స్వయం ఉపాధి మహిళా సంఘంనుకు సంబంధించనది. ( )

ఎ) ఇది 1971 సం॥ లో ఏర్పడింది.

బి) ఇది 1972 సం॥ నుంచి పూర్తి స్థాయి కార్మిక సంఘంగా రూపొందింది.

సి) దీనిలో 13 లక్షల మంది సభ్యులు వున్నారు.

డి) ఇది 13 రాష్ట్రాల్లో విస్తరించివుంది.

1) బి మాత్రమే 2) డి మాత్రమే 3) సి మాత్రమే 4) ఎ మాత్రమే

10. కార్మిక సంఘంనుకు సంబంధించి సరికాని అంశము. ( )

ఎ) కార్మికుల సంక్షేమం కోసం ఇది ప్రయత్నింస్తుంది.

బి) చర్చలు జరపటం

సి) కార్మికుల అవసరాలు తీర్చుట

డి) కార్మికుల సంఘాల వారు స్వయంగా పరిశ్రమల ఏర్పాటు

1) సి మాత్రమే 2) డి మాత్రమే 3) ఎ మాత్రమే 4) బి మాత్రమే

# 20. జానపదులు - మతం

* ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి చెందిన గ్రామ దేవతలలో పోచమ్మ ఒకరు.
* ప్రతి గ్రామంలో చిన్నగుడి ఉంటుంది. గ్రామాలలో ప్రత్యేక సందర్భాలలో పండుగలు, జాతరలు సమయంలో అన్ని కులాలకు చెందిన వారు బోనాలుతో గుడికి వెళ్తారు.
* **<u>మైసమ్మ</u>** :- మైసమ్మను పశువులను రక్షించే దేవతగా నమ్ముతారు. పశువుల పాకలలో ఒక గూడును ఏర్పాటు చేసి దానికి సున్నం కొట్టి అందంగా అలంకరిస్తారు. కుంకుమ బొట్లు పెడతారు. దానినే మైసమ్మ గూడు అంటారు.
* చాలా ప్రాంతాలలో కట్టమైసమ్మ అనే గ్రామ దేవతను నీటి దేవతగా పూజిస్తారు. గట్టుపైన చిన్నరాయిని ఏర్పాటు చేసి పూజిస్తారు.
* **<u>గంగమ్మ :-</u>** ఆమెను జలదేవతగా పూజిస్తారు. ఈమె మత్స్యకారులను కాపాడే దేవతగా భావిస్తారు.
* **<u>ఎల్లమ్మ :-</u>** ఎల్లమ్మను, పోలేరమ్మ, మరియమ్మ, రేణుకమ్మ, మహంకాళి, జోగమ్మ సోమలమ్మ అనే ఇతర పేర్లతో పిలుస్తారు.
* ఎల్లమ్మను సరిహద్దులను కాచే దేవతగా నమ్ముతారు. ఇంకా ఏ చెడు, జబ్బు గ్రామంలోకి రాకుండా కాపాడుతుందని భావిస్తారు. ప్రజలు ముఖ్యంగా కలరా వంటి అంటువ్యాధులు రాకుండా చేయమని ప్రార్థిస్తారు.
* **<u>పోతురాజు</u>** :- తమ వ్యవసాయ భూముల్ని పంటలను భయంకరమైన తెగుళ్ళ నుండి దొంగలనుండి, జంతువుల నుండి పోతురాజు కాపాడతాడని రైతుల విశ్వాసము.
* **<u>బీరప్ప మరియు కాటమరాజు</u>** :- వీరు ఇరువురు ఆవులకాపరుల చేత గొర్రెల కాపరుల వర్గానికి చెందిన ప్రజల చేత పూజింపబడతారు. వీరిని పశువులు, గొర్రెలకు రక్షకులుగా భావిస్తారు.
* కాటమరాజు, నెల్లూరు రాజులతో పశువులు మేపుకొనే హక్కులను గూర్చి పశువుల కాపరులుగా పోరాడారు.
* **<u>సమ్మక్క - సారక్క</u>** (మేడారము) జాతర :- దీనినే మేడారము జాతర అనికూడ అంటారు. ఈ జాతర వరంగల్లు జిల్లాలోని తాడ్వాయి మండలంలోని మేడారము అనే గ్రామంలోని అడవీ ప్రాంతానికి చెందిన వాళ్ళు జరిపే జాతర.
* ఈ జాతరకు దాదాపు కోటిమంది ప్రజలు హాజరువుతారు.
* **<u>సిరిమానోత్సవము - విజయనగరము :-</u>** ఈ ఉత్సవము విజయనగరరాజులు ఉత్తర ఆంధ్ర ప్రాంతాన్ని పరిపాలించిన కాలంలో ప్రారంభమైనది. సిరిఅనగా సన్నని లేదా చిన్నది మరియు మాను మొద్దు లేదా కర్ర అని అర్థం. పైడితల్లి అమ్మ వారిని మ్రాను పై కూర్చో పెట్టి జరిపే ఉత్సవం కనుక దీనిని సిరిమానోత్సవం అంటారు. దీనినే తోరెళ్ళ ఉత్సవం అని కూడా అంటారు.
* **<u>మెహర్రం (పీర్ల) మరియు ఉర్సు</u>** :- చెడుకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన వారి గౌరవవార్థం ప్రార్థనలు చేస్తారు. కర్బలా యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనుమడు చనిపోయాడు.
* ఉర్సులు ముస్లిం సన్యాసుల సంవత్సరీక పండుగలుగా చేస్తారు.
* 400 సం॥రాల పూర్వం కడపజిల్లాలో అమీర్‌పిర్ దర్గా కాజాపీరుల్లా హుస్సేన్ యొక్క సమాధిపై నిర్మించారు.

* **<u>రొట్టెల పండుగ:– నెల్లూరు</u>**:– సంవత్సరానికి 3 రోజులు జరిపే ఉర్సు నెల్లూరు జిల్లాలోని బారా షాహిద్ దర్గాలో జరుపుతారు.
* **<u>బోనాలు</u>** :– బోనాలు ప్రసిద్ధిచెందిన జానపద పండుగ. ఇది తెలంగాణా రాష్ట్రంలో బాగా జరుపుతారు.
* అందంగా అలంకరించిన పూలతో నిండిన కుండలను స్త్రీలు తలలపై పెట్టుకొని ఊరేగింపులో పాల్గొంటారు. దీనినే ఘటం అంటారు.
* పల్నాటి వీరుల కథని శ్రీనాథుడు 1450లో రాశారు. దానిలో పోతురాజుని పూజించినట్లుగా ఉన్నది.
* వినుకొండ వల్లభాచార్య తన "క్రీడాభిరామము" నందు పల్నాటి వీరులు మైలార అనే పేరుగల అమ్మతల్లిని వరంగల్లులో పూజించినట్లు కలదు.

## <u>బిట్లు</u>

1. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రసిద్ధి చెందిన గ్రామ దేవత ( )

   ఎ) మైసమ్మ　బి) గంగమ్మ　సి) ఎల్లమ్మ　డి) పోచమ్మ

   1) ఎ మరియు బి　2) సి మరియు డి　3) డి మాత్రమే　4) సి మాత్రమే

2. పశు సంపద కాపాడే దేవతగా పేరుంది ( )

   ఎ) గంగమ్మ　బి) పోచమ్మ　3) ఎల్లమ్మ　4) మైసమ్మ

   1) ఎ,బి,సి,డి　2) ఎ,సి,డి　3) డి　4) సి

3. తమ వ్యవసాయ భూముల్ని పంటలను భయంకరమైన తెగళ్ళ నుండి దొంగల నుండి, జంతువుల నుండి ఎవరు కాపాడుతారని రైతుల విశ్వాసం. ( )

   1. పోతరాజు　2. బీరప్ప

   3. కాటమరాజు　4. మైసమ్మ

4. సమ్మక్క, సారక్క జాతర ఏ జిల్లాలో జరుగుతుంది. ( )

   1. వరంగల్　2. నల్గొండ

   3. అనంతపురం　4. కడప

5. అమీన్ పీర్ దర్గా ఏ జిల్లాలో వుంది. ( )

   ఎ)కర్నూలు　బి) కడప

   సి)నెల్లూరు　డి) గుంటూరు

   1) డి　2) సి　3) ఎ　4) బి

6. క్రింది వాటిలో సరియైనది. ( )

   ఎ)తెలంగాణా ప్రసిద్ధిగాంచిన జానపద పండుగ – బోనాలు

   బి)పల్నాటి వీర చరిత్ర – శ్రీనాథుడు

   సి)క్రీడాభిరామము – వల్లభరాయుడు

   డి)అంటురోగాలు నుండి – దుష్టశక్తుల నుండి, కలరా లాంటి వ్యాధులు నుండి కాపాడమని ప్రజలు ప్రార్థిస్తారు– ఎల్లమ్మ.

   1) డి మాత్రమే　2) సి మాత్రమే　3) ఎ మాత్రమే　4) ఎ,బి,సి,డి

7. క్రింది వానిలో సరియైన వాక్యం గుర్తించుము. ( )

ఎ) ఎ.పిలో ప్రసిద్ధి చెందిన గ్రామ దేవతలలో పోచమ్మ ఒకరు.

బి) మైసమ్మను పశువులను రక్షించే దేవతగా నమ్ముతారు.

సి) గంగమ్మను జలదేవతగా పూజిస్తారు.

డి) తమ వ్యవసాయ భూములను పంటల నుండి భయంకరమైన తెగుళ్ళ నుండి దొంగల నుండి జంతువుల నుండి పోతురాజు కాపాడతాడని రైతుల విశ్వాసము.

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

8. క్రింది వానిలో సరికానిది గుర్తించుము. ( )

ఎ) సిరిమానోత్సవము – విజయనగరం జిల్లాలో జరుగుతుంది.

బి) సిరిమానోత్సవము – విశాఖపట్నం జిల్లాలో జరుగుతుంది.

సి) అమీన్ పీర్ దర్గా – నెల్లూరు జిల్లాలో ఉంది.

డి) అమీన్ పీర్ దర్గా – కడప జిల్లాలో వుంది.

1) ఎ మరియు సి 2) బి మరియు సి 3) సి మరియు డి 4) ఎ మరియు డి

9. మేడారము జాతరకు సంబంధించి సరికానిది ఏది. ( )

ఎ) ఇది వరంగల్ జిల్లాలో జరుగుతుంది.

బి) మేడారము అనే గ్రామంలో జరుగుతుంది.

సి) అటవీ ప్రాంతానికి చెందిన వాళ్ళు జరిపే జాతర

డి) ఈ జాతరకు దాదాపు 5 లక్షల మంది ప్రజలు హాజరు అవుతారు.

1) బి మాత్రమే 2) సి మాత్రమే 3) డి మాత్రమే 4) ఎ మాత్రమే

10. సిరిమానోత్సవమునకు తప్పుగా వున్న వాక్యాన్ని గుర్తించుము. ( )

ఎ) సిరి అనగా సన్నని లేదా చిన్నది

బి) పైడితల్లి అమ్మవారును మ్రానుపై కూర్చోబెట్టతారు.

సి) దీనినే తోరేళ్ళ ఉత్సవం అని కూడ అంటారు.

డి) ఇది రాయలసీమ ప్రాంతములో ప్రసిద్ధి చెందిన ఉత్సవము.

1) బి 2) సి 3) డి 4) ఎ

11. బోనాలు పండుగకు సంబంధించి తప్పుగా వున్న వాక్యం గుర్తించుము. ( )

ఎ) బోనాలు తెలంగాణా ప్రాంతములో ప్రసిద్ధిచెందిన జానపద పండుగ

బి) బోనాలు ఉత్తర ఆంధ్రాలో ప్రసిద్ధి చెందిన జానపద పండుగ

సి) బోనాలు ఉత్సవములో ప్రసిద్ధి చెందిన అంశము ఘటం.

డి) అందంగా అలంకరించిన పూలతో నిండిన కుండలను స్త్రీలు తలపై పెట్టుకుని ఊరేగింపులో పాల్గొంటారు.

1) బి మాత్రమే 2) ఎ మాత్రమే 3) డి మాత్రమే 4) సి మాత్రమే